తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
15 ఆగస్టు 2023



# వరద పోటుతో...

## హిమాయత్ సాగర్ జలాశయం 10 గేట్లు ఎత్తివేత

**రాజేంద్రనగర్, ఆగస్టు 14 (జనం సాక్షి) :** గరిష్టమటానికి హిమాయత్ సాగర్ నీటిమట్టం రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు, బిజెఎంసి కమిషనర్ శరత్చంద్ర ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. ఉదయం 6 క్రస్ట్ గేట్ల ద్వారా, సాయంత్రం 4 గంటల కు10 క్రస్ట్ గేట్లను 4 అడుగు మేర పై ఎత్తి నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు.ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో హిమాయత్ సాగర్ జలాశయం కు వరద పోటుతో గరిష్ట స్థాయికి చేరుకొని జలాశయం నిండుకుండలా మారింది. గత కొన్ని రోజుల్లో నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అధికారుల అప్రమత్తమై నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు. హిమాయత్ సాగర్ జలాశయ పూర్తి స్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు కాగా, గురువారం ఉదయం 7 గంటల వరకు 1762.10 అడుగు మేర వరద ప్రవాహం వచ్చి చేరింది. ఎగువ ప్రాంతాల నుంచి 17000 క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరడంతో, 5944 క్యూసెక్కుల నీటిని 6 క్రస్ట్ గేట్లు 3 అడుగుల మేర పైకెత్తి నీటిని ఈసీ దిగువ ప్రాంతాలకు వదిలారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో రాజేంద్ర నగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర , రాజేంద్రనగర్ తహసిల్దార్ బొమ్మ రాములు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయ చర్యలు పునరావాస కేంద్రాలపై సమీక్షించారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం గంట గంటకు పెరిగి 13000 క్యూసెక్కుల వరద ప్రవాహంగా జలాశయంలోకి వరద వచ్చి చేరింది. సాయంత్రం 4 గంటలకు 13400 క్యూసెక్కుల నీటిని 10 క్రస్ట్ గేట్లు 4 అడుగుల మేర పైకెత్తి దిగువ ఈసీ లోకి వదిలారు. లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించామని బిజెఎంసి కమిషనర్ శరత్చంద్ర పేర్కొన్నారు. కొన్ని సంవత్సరాల తర్వాత వరద ప్రవాహంతో హిమాయత్ సాగర్ 10 గేట్లు ఎత్తి వేయడంతో చూసేందుకు వచ్చే సందర్శకులకు అధికారులు అనుమతి ఇవ్వక పోవడంతో వచ్చి వెను తిరిగి పోతున్నారు. మరోవైపు ముందస్తు ప్రమాదాలు జరగకుండా ట్రాఫిక్ పోలీసులు రాజేంద్రనగర్ ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ను పూర్తిగా మూసివేసి ప్రమాదాలు జరగకుండా పగడ్బందీ చర్యలు చేపట్టారు.







# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

### ఘట్కేసర్‌లో ఎమ్ఎస్ బేకరీ షాప్ ప్రారంభం



**ఘట్కేసర్, ఆగస్టు 14 జనం సాక్షి :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఎమ్ఎస్ బేకరీ షాప్‌ను మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి-బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు మామిడ్ల ముత్యాల యాదవ్, మాజీ ఛైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మండల్ సొసైటీ బ్యాంకు ఛైర్మన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అదే రోజు, ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణ పనులను తోటకూర వజ్రేష్ యాదవ్, ముల్లి పావని జంగయ్య యాదవ్, వేముల మహేష్ గౌడ్, ముత్యాల యాదవ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ, పేదలకు సొంత ఇంటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదలకు ఆర్థిక సాయం, ఇంటి స్థలంతో పాటు నాణ్యమైన నిర్మాణానికి సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణంలో నాణ్యమైన సిమెంట్ ఉపయోగించి, దీర్ఘకాలం నిలిచేలా కట్టాలని సూచించారు. ఈ పథకం ద్వారా పేద ప్రజల సొంత ఇంటి కలకు సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, మాజీ కౌన్సిలర్ కడపోల్ల మల్లేష్, మాజీ సహకార బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకట్ ముదిరాజ్, మొయినార్టీ అధ్యక్షులు ఫరూక్, డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు, ఎస్సీ శ్రీనివాస్, ఎస్సీ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్, నాయకులు సిరాజ్, కాయుమ్, రఫిక్, సల్మాన్ రాజు, రమేష్, నరేష్, ఎన్ఎఫ్‌సీ నగర్ మల్లేష్, రామాంజి పాల్గొన్నారు.

# జస్ట్ మిస్...

## ఓ అధికారి తల పగిలేది

- భయం భయంగా విధులు చేపడుతున్న అధికారులు
- పెచ్చులూడిన తాసిల్దార్ కార్యాలయం
- నాయకులకు మరమ్మత్తులు చేయమని మొరపెట్టుకున్న పట్టించుకోని వైనం



**జిల్లేడు చౌదరిగూడ ఆగష్టు 15 (జనంసాక్షి):** మండల తాసిల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థలో ఉంది. అధికారుల తలలపై పెచ్చులూడి పడుతున్నాయి. గురువారం నాడు అధికారి విధులు నిర్వహిస్తుండగా అకస్మత్తుగా పైకప్పు పెచ్చులూడి తన పక్కనే పడింది.తన తలపై పడటానికి జస్ట్ మిస్ అయ్యింది. అధికారులు భయం భయంతో విధులు చేపడుతున్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని మరమ్మత్తులు కోరుతున్నారు.ఇది ఇలాగే ఉంటే ప్రాణాలు పోయే ప్రమాదం ఏర్పడుతుందేమోనని భయంతోజంకుతున్నారు.

# భారీ వర్షాలకు పంట పొలాల్లోకి చేరిన వర్షపు నీరు

**బొంరాస్ పేట,ఆగస్టు 14 (జనం సాక్షి):** మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు పంట పొలాల్లోకి వర్షపు నీరు చేరి తీవ్ర నష్టం కలిగించింది. మండల పరిధిలోని మూడుమామిళ్ల తండా దగ్గర కాలువ తెగి నీరు పంట పొలాల్లోకి వెళ్లడంతో పంట పొలాలను ఏడీఏ శంకర్ రాథోడ్ పరిశీలించి సలహాలు,సూచనలు అందజేశారు. ఏర్పుమళ్ళ కాకరవాణి వాగు ఉధృతంగా ప్రవహించడంతో వాగు సమీపంలోని వరి పంటలోకి భారీగా ఇసుకమేట పెట్టి వరి పంట తీవ్రంగా నష్టపోయిందని రైతులు వాపోతున్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పోలప్ప, ఏఈవో హేమ ఆయకట్టు రైతులు అంజిలప్ప, నాన్య నాయక్ ఉన్నారు.



## జోరు వానతో ఉప్పొంగిన ఈసీవాగు

- పంటపొలాలో పరవళ్లు నీట మునిగిన పంటపొలాలు, పూలతోటలు



మొయినాబాద్ ఆగస్టు 14 (జనంసాక్షి): మండలంలో జోరు వానలు కురియడంతో ఈసీ వాగు ఉప్పొంగి పంటపోలాలపై పరవళ్లు తొక్కింది. గురువారం ఉదయం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో గల ఈసీ వాగు నీటితో కళకళలాడుతూ పరవళ్లు తొక్కింది. దీంతో చుట్టు పక్కల గ్రామాలు, ప్రాంతాల నుంచి ప్రజలు విచ్చేసి ఆనందంగా తిలకించారు. ఈసీ వాగు పరవళ్లు తొక్కి పంటపొలాలలో ప్రవహిస్తుండడంతో వరి మళ్లు, కూరగాయల పంటలు, పూలతోటలు నీట మునిగాయి. ఈసీ వాగు పక్కనే ఉన్న అమ్మాపూర్ గ్రామాన్ని తాకుతూ ఉధృతంగా ప్రవహించింది. రక్తమైసమ్మ సమీపంలో ఉన్న ఓ ఫంక్షన్హాల్లో భారగా వర్షం నీరు చేరింది. ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద నీటితో అమ్మాపూర్, బాకారం లింక్ రోడ్డు పూర్తిగా నీటిలో మునిగిపో యింది రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గత 2-3 సంవత్సరాల తరువాత ఈరోజు వచ్చిన ఈసీవాగు వరవళ్లు అధికంగా ఉప్పొంగి ప్రవహించడంతో ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈసీ వాగు చుట్టు పక్కల ఎటు చూసిన వరద నీరు ప్రవహిస్తు నీటితో జోరుగా ప్రవహించింది. ఈ నీరంతా హిమాయత్ సాగర్ చెరువులోకి తరలివెల్లింది.

## 17న నారాయణ్ సేవా సంస్థాన్ నారాయణ్ లింబ్ ఫిట్‌మెంట్ క్యాంప్

- హైదరాబాద్‌లో 780 మందికి పైగా వికలాంగులకు ఉచితంగా కృత్రిమ చేతులు, కాళ్ళు



ఖైరతాబాద్ (జనంసాక్షి): దివ్యాంగులకు, మానవతావాద ప్రయోజనాలకు ప్రసిద్ది చెందిన ఉదయపూర్‌కు చెందిన నారాయణ్ సేవా సంస్థాన్, ఆగస్టు 17వ తేదీ ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచిత నారాయణ్ లింబ్ కాలిపర్స్ ఫిట్‌మెంట్ క్యాంప్‌ను నిర్వహించనుంది. ఈ శిబిరం ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు హైదరాబాద్‌లోని చంపాపేటలోని మినర్వా గార్డెన్స్‌లో జరుగుతుంది, ఉదయం 11:00 గంటలకు ప్రారంభోత్సవం జరగనుంది. ఈ శిబిరం ముందుగా ఎంపిక చేయబడిన దివ్యాంగులకు మాత్రమే ఉచితంగా ప్రయోజనం చేకూరుస్తుంది. సంస్థాన్ మీడియా మరియు పబ్లిక్ రిలేషన్స్ డైరెక్టర్ భగవాన్ ప్రసాద్ గౌర్ మాట్లాడుతూ, వివిధ రాష్ట్రాలలోని దివ్యాంగులైన సోదరులు సోదరీమణులను చేరుకోవడానికి, వారి స్వస్థలాల కు సమీపంలో సేవలను అందించడానికి సంస్థాన్ గత 40 సంవత్సరాలుగా కృషి చేస్తోందని అన్నారు. ఈ కొనసాగుతున్న మిషన్‌లో భాగంగా, నారాయణ్ సేవా సంస్థాన్ గతంలో ఏప్రిల్ 6న హైదరాబాద్‌లో ఉచిత నారాయణ్ లింబ్ కొలత శిబిరాన్ని నిర్వహించింది. 1,100 మందికి పైగా రోగులు హాజరయ్యారు, వారిలో రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర ప్రమాదాల కారణంగా చేతులు లేదా కాళ్ళు కోల్పోయిన 780 మంది వ్యక్తులను ఎంపిక చేసి, నారాయణ్ లింబ్స్ కోసం వారి కాస్టింగ్ కొలతలు తీసుకున్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం

కొడంగల్ ,ఆగస్టు14(జనంసాక్షి): 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 9 గంటలకు కొడంగల్ తాహసిల్దార్ కార్యాలయంలో జాతీయ పతాక విష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున జాతీయ పథకా విష్కరణ లో అధికారులు, అనాధికారులు, పట్టణ ప్రముఖులు మరియు ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరై జాతీయ పతక విస్కరణ కార్యక్రమము జయప్రదం చేయగలనని కొడంగల్ తాహసిల్దార్ బి విజయకుమార్ కోరారు.

## రాజీవ్ యువ వికాసం వెంటనే అమలు చేయాలి

- ఉద్యోగాలు భర్తీ చేసి, జ్యాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి
- బీఆర్ఎస్ వ్యాచారం మండల నాయకులు గోవర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14 (జనంసాక్షి): రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని మంచాల మండల బీఆర్ఎస్ యాచారం మండల నాయకులు గోవర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను అన్ని విధాలా మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం కింద రూ.50 వేల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలిస్తామని చెప్పి నేటికీ ఇవ్వలేదని విమర్శించారు. బడ్జెట్లో రూ.6 వేల కోట్లు కూడా కేటాయించి ఇవ్వడం మరిచిపోయిందన్నారు. ఇప్పటికే ఆ పథకంలో భాగంగా 16, 25,000కు పైగా నిరుద్యోగులు దరఖాస్తు చేసుకుని రుణాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం వాయిదా వేసిందన్నారు. సిబిల్ స్కోరు లేకున్నా నిరుద్యోగ యువతకు ఈ పథకాన్ని అమలు చేయాలని, లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరిం చారు. రాష్ట్రంలో ఆయా శాఖల్లోని ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు అండగా ఉంటున్నా మని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారునికి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

## సమస్యలేని పాఠశాలగా తీర్చిదిద్దుతాం

- ప్రభుత్వ పాఠశాలలో ఎల్ఈడి టీవీ సౌండ్ సిస్టంను అందించిన కార్పొరేటర్ దంపతులు



రాజేంద్రనగర్,ఆగస్టు14(జనంసాక్షి): ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి అండగా ఉంటానని కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ పేర్కొన్నారు. గత వారం కిందట ఎర్రబోడ ప్రాథమిక పాఠశాలలో సాంకేతిక విద్యలో ఎల్ఈడి స్మార్ట్ టీవీ సౌండ్ సిస్టం ప్రధానోపాధ్యాయులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, ఆమె స్పందించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అభ్యసించే విధంగా ఆర్థిక భరోసాగా టీవీ అండ్ సౌండ్ సిస్టంను రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ దంపతులు అందించి ఔదార్యం చాటుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అర్చన జయ ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి మరిన్ని మౌలిక సదుపాయాల కొరకు తమవంతు సహకారం అందించాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్పొరేటర్ దంపతులకు ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి ధర్మారెడ్డి , జీవన్ దాస్, సూర్య ప్రకాష్ రెడ్డి, రాజేష్, గిరిబాబు,ప్రేమ్ రాజ్, రాహుల్, రాము చారి పాల్గొన్నారు

## భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా ఎస్పీతో కలిసి ఇందర్ గ్రామాన్ని పరిశీలించిన కలెక్టర్ ప్రతీక్ జైన్



పెద్దెముల్ ఆగస్టు14(జనంసాక్షి): వికారాబాద్ జిల్లాకు వాతావరణ శాఖ ప్రకటించిన రెడ్ అలెర్ట్ ప్రకటించడంతో జిల్లా యంత్రాంగం పూర్తిగా అలర్ట్ అయ్యి పనిచేస్తోంది. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో పాటు వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. భారీ వర్షాల ప్రకటన నేపథ్యంలో గురువారం వికారాబాద్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లు పెద్దేముల్ మండలం ఇందూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రజలు పెద్ద పెద్ద భవనాల వద్ద ఉండరా దని, చెట్లు వద్ద కూడా ఉండరాదన్నారు. పిడుగులు పడే అవకాశం ఉందని కావున ప్రజలు బయటకు రావద్దని సూచించారు. రైతులు పశువులను పశుగ్రాసం కోసం బయటకు తీసుకెళ్లరాదన్నారు. వాగులు, నదులు ఉధృతంగా ప్రవహిస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఎవైవనా కొట్టుకపో తున్నట్లు, ఏమైనా ప్రమాదం జరిగినా కాపాడేందుకు సిద్ధంగా రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దెముల్ మండల తహ సిల్దార్ వెంకటేశ్వర ప్రసాద్. మండల ఎంపీడీవో రతన్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాండూరు బీజేపీ నేతలకు జిల్లా కార్యవర్గంలో చోటు

- జిల్లా ప్రధాన కార్యదర్శులుగా, ఉపాధ్యక్షులుగా ఎంపిక
- బీజేపీ జిల్లా అధ్యక్షుల ద్వారా నియామకపత్రాలు అదజేత



తాండూరు అగస్టు 14(జనంసాక్షి): పట్టణానికి చెందిన బీజేపీ నేతలకు జిల్లా కార్యవర్గంలో చోటు దక్కింది. ఇందులో భాగంగా పట్టణానికి చెందిన బీజేపీ నేతలు పటేల్ విజయ్ కుమార్, సుదర్శన్ గౌడ్, జుంటుపల్లి వెంకట్, బంటారం లావణ్య, పటేల్ సాయిరెడ్డిలు పార్టీలో కొనసాగుతున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ఆదేశాల మేరకు వారికి కీలక పదవులను అప్పగించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పటేల్ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులుగా సుదర్శన్ గౌడ్, పటేల్ సాయి రెడ్డి(మాజీ ఎంపీటీసీ), జిల్లా కార్యదర్శులుగా జుంటుపల్లి వెంకట్, బంటారం లావణ్య(మాజీ కౌన్సిలర్)ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షులు డా. రాజశేఖర్ రెడ్డి వారికి నియామకపత్రాలు అందజేశారు. అనంతరం నియామకమైన నేతలు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు పార్టీలో కీలక పదవులు దక్కించుకున్న వారికి నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆర్‌ఎంసీ ప్లాంట్‌పై చర్యలు తీసుకోండి

- **ది సిటిజన్ కౌన్సిల్ సభ్యులు కమిషనర్‌కు వినతి పత్రం**



**రాజేంద్రనగర్,ఆగస్టు14(జనంసాక్షి):** నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆర్ఎంసీ ప్లాంట్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని ది సిటిజెన్ కౌన్సిల్ సభ్యులుమున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ఆనంద హోమ్స్ లెగసీ నివాస సముదాయంలో, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆర్‌ఎంసీఆ కర్మాగారం వల్ల స్థానిక ప్రజలకు భీకర శబ్దంతో పాటు, ప్లాంట్ నుండి వెలువడుతున్న ధూళి కణాలు, పొగ కారణంగా బయోత్ కాలనీ, పయనీర్ కాలనీ, శ్రీకృష్ణ రెడ్డి ఎంక్లేవ్, ఈవీవీ కాలనీ, సైబర్ ఈ పార్క్, పుప్పాలగూడ వాసులు శ్వాసకోశ సమస్యలు,కంటి జబ్బులు, గుండె సంబంధిత మైన సమస్యలతో అనారోగ్యాల పాలవుతున్నారు. ఆనంద హోమ్స్ సమీపంలోని 100 అడుగుల ప్రధాన రహదారి బటర్‌ఫ్లై సర్కిల్ నుండి ఆలిజాపూర్ వరకు భారీ వాహనాల రాకపోకలతో రోడ్ల మధ్యలో గుంతలు ఏర్పడి నీటి నిల్వలతో పూర్తిగా ఛిద్రం మయ్యాయని,తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి మణికొండ మున్సిపాలిటీ తక్షణమే స్పందించి, బాధ్యతాయుత చర్యలు తీసుకోకపోతే, ఆర్ఎంసీ ప్లాంట్‌ను మూసి వేయించేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరిఫ్, మహ్మద్ ,సిటిజన్స్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి బొద్దు శ్రీధర్, కార్యవర్గ సభ్యుడు అలశ్యం నవీన్, వంశీ, రామ్మోహన్, ఫైజ్, అతీఫ్ సైఫ్,హైదర్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులు అందుబాటులో ఉండాలి

- **వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డి**
- **మత్తడి దూకిన బొంరాస్ పేట పెద్ద చెరువు**
- **మండలంలో 43.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు**





**బొంరాస్ పేట, ఆగస్టు 14 (జనంసాక్షి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,ఎస్పీ నారాయణరెడ్డితో కలిసి బొంరాస్ పేటకు వెళ్లే దారిలో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి కింద పారుతున్న వాగును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మూడు రోజులపాటు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేస్తూ ఇలాంటి ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని,వరదలు వచ్చే ప్రాంతాల్లో ఎలాంటి నష్టాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని అధికారులకు సూచించారు.అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయక చర్యలు చేపట్టాలన్నారు.మండల పరిధిలోని ఏర్పుమళ్ళ కాకరవాణి ప్రాజెక్టు ఉగ్రరూ పం దాల్చి ప్రవహించడంతో మత్స్యకారులు చేపలు బయటకు వెళ్లకు ండా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక జాలి వరద తాకిడికి కొట్టుకుపోవడంతో చేపలు దిగువకు వెళ్లి భారీగా నష్టం వాటిల్లిందని ప్రభుత్వ పరంగా తమను ఆదుకోవాలని మత్స్యకారులు శ్రీనివాస్,లక్ష్మయ్య కోరుతున్నారు.భారీ వర్షాలకు తుంకీమెట్ల నుండి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డుపై నుండి వరద ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి .కార్యాలయాలకు వెళ్లే అధికారులు బ్రిడ్జి సమీపంలో పార్కింగ్ చేసి విధులకు హాజరయ్యారు.అటు మదనపల్లి నిండి బురాన్పూర్ మధ్య, మెట్లకుంట బుర్రి తండా మధ్య రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ ఉన్నతాధికారుల ఆదేశాలతో ఆయా చెరువులు,రోడ్డుపై నీరు ప్రవహిస్తున్న ప్రాంతాలలో పోలీసులు బారికెడ్లు ఏర్పాటు చేసి పహారా కాస్తున్నారు .కలెక్టర్ పర్యటన వెంట తహశీల్దార్ పద్మావతి ఎంపీఓ రవి నాయక్, డీఎస్పీ శ్రీనివాస్, సీఐ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

# కారు చీకట్లో జనగాం

- **సుమారు 12 గంటల పాటు విద్యుత్ సరఫరా బంద్**
- **తీవ్ర ఇబ్బందులు పడిన గ్రామస్తులు**
- **విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం శూన్యం**
- **దోమల బెడదతో ఇబ్బందులు పడిన ప్రజలు**

**పెద్దేముల్ ఆగస్టు 14(జనంసాక్షి):** విధి నిర్వహణలో కొంతమంది విద్యుత్ శాఖ అధికారులు అలసత్వం వహిస్తున్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో బుధవారం రాత్రి 7.50గంటల నుంచి పలు లైన్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో గ్రామస్తులు రాత్రి నుంచి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అసలే వర్షాకాలం ఉండటంతో దోమల బెడదతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వస్తున్నాయి. చిమ్మ చీకట్లు ఉన్న.. వ్యాధులు ప్రభలినకూడా అధికారులు ""వీ డోంట్ కేర్" అంటున్నారు. గ్రామంలో వీధిలైన్‌తో పాటు పలు ఇళ్లల్లో కరెంటు సరఫరా లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. విషయాన్ని స్థానిక విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తుందని పలువురు పేర్కొంటున్నారు. చినుకుపడితే చాలు విద్యుత్ సరఫరా ఆగిపోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖలో పనిచేసే కొంతమంది స్థానిక ప్రాంతానికి చెందిన అధికారులు కావడంతో ఆడిందే ఆట.. పాడిందే పాటగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం రాత్రి 7 తర్వాత నిలిచిపోయిన విద్యుత్ సరఫరా గురువారం ఉదయం 7.16 కు విద్యుత్ పునరుద్ధరణ చేశారు. సుమారుగా 12 గంటల పాటు విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామస్తులు చీకట్లో ఇబ్బందులు పడ్డారు. స్థానిక లైన్ మెన్ చంద్రశేఖర్ విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమస్యను చెప్తే పెడచెవిన పెడుతున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ప్రజలకు సక్రమంగా సేవలు అందించని ఇలాంటి లైనుమెన్ పై ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## నిరుపేద వివాహానికి ఆర్థిక సహకారం



**కేశంపేట్, ఆగస్టు 14 (జనంసాక్షి) :** మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన తీగపూర్ సాయి వివాహం గురువారం జరిగింది. వరుడుది నిరుపేద కుటుంబం కావడంతో గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు సమీర్ పటేల్ ఆర్థిక సహకారాన్ని అందించారు.

## ఇండియన్ టాలెంట్ ఒలంపిడ్ పరీక్షలో సత్తా చాటిన నవీన ఆదర్శ విద్యార్థులు



కొడంగల్, ఆగస్టు 13 (జనంసాక్షి): కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ఇండియన్ టాలెంట్ ఒలంపిడ్ పరీక్షలో స్టేట్ టాపర్ గా యశ్వంత్ మూడో తరగతి మరియు ఎస్. వరుణ్ ఎక్సలెంట్ అవార్డు , క్లాస్ టాపర్స్ అవార్డ్స్ ,రిషి ,లక్కీ. శ్రీ చరణ్ , సాహితి, విశాల, బిలాల్ సత్తా చాటారని ప్రిన్సిపాల్ నరేష్ రాజు తెలిపారు.ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కృష్ణంరాజు హాజరై వారి చేతుల మీదుగా విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రశంస పత్రాలు అందజే శారు. పరీక్ష లో సత్తా చాటిన విద్యార్థులకు ముఖ్యఅతిథికి స్కూల్ యాజమాన్యం శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణం రాజు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యా యులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు.కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఫౌండర్ డి .లక్ష్మివెంకటయ్య. స్కూల్ ప్రిన్సిపల్ డి.వి.నరేష్ రాజ్ ,వైస్ ప్రిన్సిపల్ సంతోష, ఉపాధ్యాయుల బృందం.వేదవతి, శకుంతల, నాగేంద్రమ్మ, సునీత మీరజ్ ,ప్రభాకర్, ఆఫ్రా, నాస్నిన్, కేశవులు, సంగీత, మల్లికార్జున్, మైల్లీశ్వరి, ఫాతిమా, హాకీము ,విజయ్ కుమార్ విద్యార్థులకు అభినందించారు.

## అధికారుల మొద్దు నిద్ర

- **ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది**
- **సిపిఐ మండల కార్యదర్శి కే శ్రీనివాస్**



**మొయినాబాద్ ఆగస్టు 14(జనంసాక్షి):** మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు రైతులు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ప్రతిరోజు నరకయాతన అనుభవిస్తున్నారని నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్లు బాగు చేయించే నాధుడే కరువయ్యారని అధికారులకు ప్రత్యామ్నాయంగా రోడ్లు బాగు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులు మొద్దు నిద్ర వీడటం లేదని ఎన్నికల వచ్చినప్పుడు మాత్రం ప్రజల ఓట్లు కావాలి కానీ ప్రజలకు సంబంధించిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం మరియు అధికారులు ఘోరంగా విఫలమైందని దుయ్యపట్టారు. మొయినాబాద్ నుండి సురంగల్ శ్రీరామ్ నగర్ వెంకటాపూర్ తొలుకట్ట నక్కలపల్లి ఎగ్మోర్ పల్లి కనకమామిడి పెద్దమంగళారం సజ్జన్పల్లి గ్రామాలకు సంవత్సరాలు గడుస్తున్న రోడ్లు బాగాలేని దుస్థితి ఉందని ప్రజలు కట్టే పన్నులు వాహనదారులు కట్టే రోడ్డు టాక్సు ఎక్కడ పోతున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వము మరియు అధికారులు రాజకీయ నాయకులు స్పందించి వెంటనే మరమ్మత్తు చర్యలు చేయాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు టై బెల్టుల పంపిణీ



**కేశంపేట్, ఆగస్టు 14 (జనంసాక్షి):** మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న150 మంది విద్యార్థిని విద్యార్థులకు గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ టై బెల్టులు , ఐడెంటి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంఈఓ చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం , చక్రధర్, మల్లికార్జున్, నాయకులు జగన్మోహన్ రెడ్డి , దర్శన్, దశరథ్ , పల్లె అశోక్, ఉదయ్ గౌడ్, మహమ్మద్ , మాధవ్, అరవింద్ , ఆసిఫ్, వినోద్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**పరిగి, ఆగష్టు 14 (జనం సాక్షి) :** జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. పరిగి మండలం బసిరెడ్డి పల్లి గ్రామంలో గురువారం తెల్లవారు జామున భూక్రంపణ వచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజలతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ ప్రక్రంపణలో ఇండ్ల పగుళ్లు జరిగితే గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రజలు ఎలాంటి భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కువగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ అన్ని జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. అత్యవసరం అనుకుంటేనే బయటకు రావాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా పర్యాటక ప్రాంతాల్లో బోటింగ్, ట్రెక్కింగ్ లు నిలిపివేయడం జరిగిందని పర్యాటకులు ఎవరు రాకూడదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా వర్షాల వల్ల భారీగా ఉప్పొంగుతున్న పరిగి వాగును అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో వాసు చంద్ర, తహసిల్దార్ వెంకటేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



**దోమ ఆగస్ట్ 14 (జనం సాక్షి) :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా.. భారీగా కురిసిన వర్షం కారణంగా దోమ పాలేపల్లి వాగు రోడ్ పై నుంచి ప్రమాద కరంగా ప్రవహిస్తున్న పరిస్థితిని దోమ ఎస్సై వసంత్ కలిసి సమీక్షిస్తున్నా దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి, ప్రజలు అప్రమత్తమై ఎప్పటికప్పుడు మండల వ్యాప్తంగా పరిస్థితులను తెలుసుకుంటూ అత్యవసరం అయితే తప్ప బయటికి రావద్దని జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారూ. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య ,కాంగ్రెస్ నాయకులు గౌస్ ,కృష్ణ,షబ్బీర్,శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు



**లోతట్టు ప్రాంతాలను, కాలువలను తహాశీల్దార్ షాహేదా బేగం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ, సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్ పాల్గొన్నారు.**

## అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్ :

### సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్.



**తాండూరు అగస్టు 14(జనంసాక్షి) :** భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ ఆదేశించారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని తెలిపారు. రానున్న మూడు రోజుల్లో తాండూరు డివిజన్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, హెడ్‌క్వార్టర్‌ను విడిచి వెళ్లరాదని, సెలవులు ఇవ్వబడవని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని, ప్రాణ నష్టం, పశువుల నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ బృందాలను సమన్వయం చేసుకుని 24/7 కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖలు ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులకు వ్యాధులు రాకుండా వెటర్నరీ సిబ్బంది మందులను సిద్ధంగా ఉంచాలని, శిథిలావస్థలోని భవనాలను ఖాళీ చేయించి, పురాతన భవనాల్లోని పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని, చెరువులు, ప్రాజెక్టులలో లీకేజీలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా చూడాలని ఆదేశించారు. యూరియా కొరత లేకుండా వ్యవసాయ శాఖ నిల్వలు చేసుకోవాలని, రోడ్లపై విరిగిన చెట్లను తొలగించాలని సూచించారు. అంగన్‌వాడీ, స్కూళ్లు, రెసిడెన్షియల్ భవనాల్లో సమస్యలు రాకుండా చూడాలని, గజ ఈతగాళ్లు, ఫిషర్‌మెన్‌లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లలో యాంటీ స్నేక్ వెనం మందులు అందుబాటులో ఉన్నాయని, అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్ నంబర్ 9110768664కు సమాచారం అందించాలని సబ్ కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది ఫీల్డ్‌లో అందుబాటులో ఉండి, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేసుకుని ప్రాణ, పశు నష్టం జరగకుండా చూడాలని, లోతట్టు ప్రాంతాల్లో బారికేడ్స్ ఏర్పాటు చేయాలని, 72 గంటలపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ కలెక్టర్ సూచించారు.




## గ్రోత్ క్లినిక్- అప్ వి గ్రో ప్రారంభం

**హైదరాబాద్ (జనంసాక్షి) :** అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ తన ప్రత్యేకమైన గ్రోత్ క్లినిక్– అప్ వి గ్రోను ప్రారంభించినట్లు ప్రకటించడానికి సంతోషంగా ఉంది, ఇది పిల్లలు మరియు యుక్తవయసులో పెరుగుదల మరియు అభివృద్ధి సమస్యలను గుర్తించడం మరియు నిర్వహించడం లక్ష్యంగా ఉన్న సమగ్ర కేంద్రం. తమ పిల్లల పొట్టి ఎత్తు లేదా ఆలస్యంగా పెరుగుదల గురించి సమాధానాలు కోరుకునే తల్లిదండ్రుల సంఖ్య పెరుగుతుండడంతో, ఈ క్లినిక్ విస్తృత శ్రేణి పెరుగుదల సంబంధిత పరిస్థితులకు ముందస్తు గుర్తింపు, ఖచ్చితమైన రోగ నిర్ధారణ మరియు వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందించడానికి రూపొందించబడింది. "ఎదుగుదల కేవలం ఎత్తు మరియు బరువు కంటే ఎక్కువబీ ఇది మీ పిల్లల మొత్తం ఆరోగ్యం, హార్మోన్లు, పోషకాహారం మరియు భావోద్వేగ శ్రేయస్సును ప్రతిబింబిస్తుంది. పెరుగుదల కోసం ప్రత్యేకంగా ఉన్న ఈ సమగ్ర సంరక్షణ క్లినిక్ తల్లిదండ్రుల పెరుగుతున్న ఆందోళనలకు ముందస్తు రోగ నిర్ధారణ, వ్యక్తిగతీకరించిన సంరక్షణ మరియు ప్రతి బిడ్డ వారి పూర్తి సామర్థ్యంతో ఎదగడానికి సహాయపడే సరైన మార్గదర్శకత్వాన్ని అందించడం ద్వారా సమాధానంగా ఉంటుంది, "అని అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు ఉన్నం అన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్‌గా చల్లా ప్రభాకర్



**కాప్రా/ఉప్పల్ ఆగస్టు 14 (జనం సాక్షి ) :** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ గా చల్లా ప్రభాకర్ ను నియమించారు. గురువారం హబ్సిగూడ సుప్రభాత్ హోటల్ లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ స్థాయి గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో పార్లమెంట్ ఇన్చార్జి నాయని బుచ్చిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ప్రభాకర్ మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా పనిచేసి హిందుత్వ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు బాధ్యత రావడానికి సహకరించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, కార్యదర్శి రమేష్ బాబు, ఓ బి సి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కేంద్ర కమిటీ సభ్యులు రేవల్లి రాజులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఉడుత నవీన్, ఫణిందర్, గౌనె శ్రీకాంత్, రవీందర్ గౌడ్, రూత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని వెంటనే ప్రకటించి అమలు చెయ్యాలి

### తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి రమేశ




**ఇబ్రహీంపట్నం , ఆగస్టు 14(జనం సాక్షి):** అబ్దుల్లా పూర్ మెట్ మండలం లో తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియూఎస్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోనీ వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టిపియుఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డిఎలు, బిల్లులు వెంటనే చెల్లించాలని పిఆర్సిని వెంటనే ప్రకటించి అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్ఏ లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరడం జరిగింది. అదే విధంగా 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన వారికి వెంటనే పాత పెన్షన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు సత్వరమే జీతాలు చెల్లించాలని, సిపిఎస్ ని రద్దు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపియూఎస్ మండల అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్, జిల్లా కార్యదర్శి శంకర్, మండల ఉపాధ్యక్షులు శ్రీహరి, మండల కార్యవర్గ సభ్యులు నాగ లక్ష్మి , నరహరి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా జుంటుపల్లి వెంకట్

- నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ ఆగస్టు 14,(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పటేల్ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గా గోరెపల్లి సుదర్శన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులుగా, గౌతపూర్ నరేందర్ రెడ్డి (సాయిరెడ్డి) జిల్లా ఉపాధ్యక్షులుగా జిల్లా కార్యదర్శిగా జుంటుపల్లి వెంకటేష్. లకు వికారాబాద్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేసిన వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాడానికి పునుకోవాలని అందరిని ఏకతాటి మీదకి తేవడానికి కృషి చెయ్యాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నికైన పటేల్ విజయ్ కుమార్ అన్నారు. పార్టీ సిద్ధాంతాలు నీతి నిజాయతిగా పార్టీ సిద్ధాంతలకు ఆదర్శంగా ఉంటూనే ప్రజా సమస్యలు పైన పెద్ద పోరాటాలు చేస్తూనే పార్టీ నీ గ్రామ స్థాయిలో కీ తీసుకెళ్లి పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పాత తాండూర్ సీతారాంపే ట్‌కు చెందిన జుంటుపల్లి వెంకట్ వారి తాత నుండి వారి వరకు జాతీయ భావాలకు కట్టుబడి పార్టీ కోసం పనిచేస్తున్నటువంటి వ్యక్తి గతంలో జిల్లా అధికార ప్రతినిధిగా పనిచేసి నేడు జిల్లా కార్యదర్శిగా నియామకం అయ్యారని వారితో పాటు ఆఫీస్ విరంగ ఎన్నికైన వారికి నియామక పత్రాలు అందజేస్తూ శుభకాంక్షలు తెలిపారు.

# పార్థీనియం మొక్కలను తొలగించాలి




**బషీరాబాద్,ఆగస్టు 14 (జనం సాక్షి)** పార్థీనియం (వయ్యారి భామ) మొక్కలు తొలగించాలని, వాటి వల్ల కలిగే నష్టాలపై ఈసిఓ ఫాన్ అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా, పంటలకు,మానవ ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలిగించే పార్థీనియం (వయ్యారి భామ) మొక్కలు విస్తృతంగా వ్యాపించి,పంటల దిగుబడిని తగ్గిస్తాయని, మానవులలో చర్మ అలర్జీలు,శ్వాస సమస్యలు,కంటి రాపిడి వంటి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయని, పశువుల మేతకు పనికిరాదు,తిన్న పక్షంలో జీర్ణకోశ సమస్యలు,విషపూరిత ప్రభావాలు కలుగుతాయని తెలిపారు.అదేవిధంగా ఎస్.ఐ నుమాన్ హలీ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడటం,పంటల ఉత్పత్తిని పెంచడం అందరి బాధ్యత హానికర మొక్కలను నిర్మూలించడంలో గ్రామస్థులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,విద్యుత్ అధికారులు, రైతులు,స్థానికులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడిపిన 6 గురికి జైలు



**రాజేంద్రనగర్, ఆగస్టు14(జనం సాక్షి) :**
మద్యం తాగి వాహనాలు నడిపిస్తే జైలుకు పంపుతామని రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఏసీపి ఎ.బాలరాజు ఇన్స్పెక్టర్ సి.ఎచ్. రాజు లు పేర్కొన్నారు. గురువారం ఆయన పత్రికా ప్రకటన ద్వారా రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపిన పలువురికి రాజేంద్రనగర్ లోని ఉప్పరపల్లి కోర్టు మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధించిందని, రాజేందర్ నగర్ ట్రాఫిక్ పోలీసులు 13 మందిని కోర్టులో హాజరుపరచగా వారిలో 6 గురికి జైలుశిక్ష మిగతా 7 మందికి ఆరాంఘర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పు ఇవ్వడంతో వారిచే ట్రాఫిక్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు.





# పారిశుద్ధ కార్మికుని పని శభాష్

**బషీరాబాద్, ఆగస్టు 14 (జనం సాక్షి)**
మండల కేంద్రంలో వరుసగా భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రధాన రహదారి విద్యుత్ ఉపకేంద్రం దగ్గర మురుగు కాలువ మూసుకుపోవడంతో వర్షపు నీరు,మురుగునీరు మడుగుల మారి ఇంటి పునాది కింది నుండి నీరు బయటికి రావడంతో భయాందోళనకు గురైన ఇంటి యజమాని వెంటనే అధికారులకు, పంచాయతీ కార్యదర్శి జయఖర్‌కు సమాచారం ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శి జేసీబీతో శుభ్రం చేసి ఎంత ప్రయత్నించినా మురుగు కాలువలో ఇరుక్కుపోయిన రాలను, చెత్తను తొలగించలేక పోయింది. అక్కడున్న పంచాయతీ కార్మికుడు మురుగు కాలవలో దిగి చేతులతో,పారతో రాళ్లను పెక్కులించి రాళ్లు,చెత్త తొలగించడంతో మురుగునీరు, వర్షపు నీరు వెళ్లడంతో అక్కడున్న ప్రజలు శభాష్ కార్మికుడా అన్ని హన్మంతునీ, నర్సింమాను అభినందించారు.



# చెరువులను, వాగులను పర్యవేక్షించిన ఎంపీడీవో. ఎంఆర్ఓ

**జిల్లెడు చౌదరి గూడ ఆగస్టు 15 (జనం సాక్షి)**
బుధవారం కురిసిన వర్షానికి మండల వ్యాప్తంగా గ్రామాలన్నీ అతలకు తలమైనాయి. ప్రజలను సురక్షితంగా ఉంచేటందుకు మండల అధికారులు గ్రామాలన్నీ చుట్టుముట్టారు. శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉండరాదని సూచించారు. కూలిపోయి ప్రమాదంలో ఉన్న ఇళ్లలో ఉండరాదని సూచించారు అలా ఉంటే కొద్దిరోజులుగా ప్రభుత్వ భవనాల్లో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలు స్థానికులు అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా సుదర్శన్ గౌడ్.



**తాండూరు అగస్టు 14(జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా గోరెపల్లి సుదర్శన్ గౌడ్ నియమితులయ్యారు.బిజెపిరాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉపాధ్యక్షులుగా గొర్రెపల్లి సుదర్శన్ గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకుఅవకాశం కల్పించిన చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బాలేశం గుప్తా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి, సీనియర్ నాయకులు మనోహర్ రావు, బాలి శివ కుమార్, నవీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణం ప్రహ్లాద రావు, పరమేశ్వర్ రెడ్డి , కిరణ్ గౌడ్, రాష్ట్ర ఓబిసి నాయకులు వెన్న ఈశ్వరప్ప, జిల్లా సీనియర్ నాయకులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం ఖాయమన్నారు.

# దాతల సహకారం అభినందనీయం



## ఇన్చార్జి ఎంఈఓ చంద్రశేఖర్

**కేశంపేట్, ఆగస్టు 14 ( జనం సాక్షి ) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు దాతలు అందజేసే సహకారం అభినందనీయమని ఇన్చార్జ్ ఎంఈఓ చంద్రశేఖర్ అన్నారు. మండల పరిధిలోని దత్తాయపల్లి గ్రామ గ్రామానికి చెందిన యువ నాయకులు మామిడిపల్లి భాస్కర్, కానుగుల రవి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై బెల్టులు , ఫోటో గుర్తింపు కార్డులు, షూ అందజేశారు. అనంతరం దాతలను పాఠశాల సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు శివ, శ్రీశైలం, వేణు, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగన్వాడి టీచర్ జ్యోతి, గ్రామస్తులు సత్తయ్య, వెంకటేష్, కుమార్, సుగుణమ్మ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సహకారంతో వీధి లైట్ల ఏర్పాటు



**కేశంపేట్, ఆగస్టు 14 (జనం సాక్షి ) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో వీధి లైట్లు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విషయాన్ని గుర్తించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీస కరుణాకర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు 20 వేల రూపాయలతో వీధి లైట్లను ఏర్పాటు చేయించారు. వీధి లైట్ల ఏర్పాటు చేయించిన కాంగ్రెస్ నాయకులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తి చంద్రయ్య, గుత్తి శేఖర్, ఆలూరు శ్రీనివాస్ రెడ్డి, కల్వకోలు నిరంజన్, ఖాజా హాలీ, చిట్టి రెడ్డి రాంరెడ్డి , కృష్ణయ్య, బత్తుల యాదయ్య పాల్గొన్నారు.

# జనసంద్రమైన ఘట్కేసర్ పింఛన్ దారుల మహాగర్జన సదస్సు





## ముఖ్యఅతిథిగా హాజరైన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**ఘట్కేసర్, ఆగస్టు 14 జనం సాక్షి:**
మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌లోని బ్రూక్ బాండ్ స్కూల్లో నిర్వహించిన వికలాంగుల చేయూత ఆసరా పింఛన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ వికలాంగుల ఆత్మబంధువు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సభలో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా, ఎన్నికలకు ముందు వికలాంగుల పింఛన్ పెంచి ఇస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పేదలను రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నాడని, తెలంగాణ సీఎం పక్క రాష్ట్రం సీఎంను చూసి నేర్చుకోవాలని ఆగస్టు మూడవ వారంలోగా పెంచకపోతే ..!

వికలాంగుల పింఛను 6వేలకు, పింఛన్దారుల పింఛను 4వేలకు కండరాల క్షీణత కలిగిన తీవ్ర వైకల్యం ఉన్నవారికి 15 వేలకు పెంచాలని, పింఛన్ పెంచడం పట్ల సీయం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం తగదని, నా వికలాంగులు, వృద్ధులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఒంటరి మహిళల పింఛన్ ఆగస్టు మూడవ వారంలోగా పింఛన్లు పెంచకపోతే... ప్రభుత్వ మెడల్ వంచి ముఖ్యమంత్రి గద్దె దింపడానికి వికలాంగుల సమాజం సిద్ధమని అన్ని రకాల పింఛన్దారుల పింఛను పెంచకపోతే తాడోపేడో తేల్చుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీ కానీ పట్టించుకున్న పాపాన పోలేదని, ఏ పార్టీ కీ పేదలపై చిత్తశుద్ధి లేదని తేలింది అన్నారు.

ఈ సందర్భంగా వికలాంగుల నాయకులు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్రంలోని 50 లక్షల వికలాంగుల పింఛన్దారులు చీటింగ్ కేసు పెట్టాలన్నారు. సెప్టెంబర్ 3లోగ మాట నిలబెట్టుకోకపోతే ముఖ్యమంత్రి గద్దె దిగడం తథ్యమని అట్టడుగు వర్గాల పింఛన్దారుల గోస తగిలిద్దని సభకు వచ్చిన పింఛన్దాల జనం సాక్షిగా గద్దె దింపడం తద్యమని ప్రతిన పూనారు. ఈ కార్యక్రమంలో సమధ్యక్షులు వి విహెచ్పిఎస్ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ మోరియాడి నరసింహ గౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్, రామచందర్, లక్ష్మణ్, విహెచ్పిఎస్ జాతీయ నాయకులు అందే రాంబాబు, ఆల్ ఇండియా వికలాంగుల జాతీయ నాయకులు కొల్లి నాగేశ్వరావు, జిల్లా వి హెచ్ పి ఎస్ నాయకులు వినయ్, విహెచ్పిఎస్ సీనియర్ నాయకులు మొక్కా ఉపేందర్ గౌడ్, మరుగుజ్జు నాయకులు పొట్టి వీరయ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు రాగం పద్మ, బాగం శ్రీనివాసరావు చౌదరి, ఇప్పల బాల నర్సయ్య మాదిగ, గడ్డం అంజయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.